**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 27 సెప్టెంబర్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **వివిధ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగు, పార్ట్‌టైమ్, గెస్టు లెక్చరర్లు, ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ...**

**ఆర్యా!**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1995 నుండి 2004 మధ్య కాలంలో ఖాళీ అయిన ప్రభుత్వ ఉద్యోగాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా భర్తీ చేసే ప్రక్రియ ప్రారంభించారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు సైతం ఇదే విధానాన్ని కొనసాగించాయి. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తానని వాగ్దానం చేసి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. కానీ రెగ్యులరైజ్ చేయలేదు. ఎన్నికల్లో మీరు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్, గెస్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తానని వాగ్దానం చేశారు. ఉపసంఘం నియమించడం తప్ప ఇంత వరకూ ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదు. రాష్ట్రంలో వివిధ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సిర్, పార్ట్‌టైమ్, గెస్టు ఫ్యాకల్టీ పేర్లతో నియమితులై ఉన్న ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,200 మంది గత 15–20 ఏళ్ళుగా పనిచేస్తున్నారు. డిగ్రీ కళాశాలల్లో 400 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో 300 మంది పనిచేస్తున్నారు. ఎయిడెడ్ కళాశాలల్లో 3,000 మంది, గురుకుల విద్యాలయాల్లో 2,100 మంది, గిరిజన గురుకులాల్లో 1,400 మంది, ఎ.పి.గురుకులాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు 500 మంది పనిచేస్తున్నారు. వీరంతా ప్రభుత్వం సాంక్షన్ చేసిన పోస్టుల్లోనే విధులు నిర్వహిస్తున్నారు. రెగ్యులరైజ్ చేయడానికి కావాల్సిన విద్యార్హతలు కలిగి ఉండి రెగ్యులర్ అధ్యాపకులు చేస్తున్న పని చేస్తున్నారు. కానీ సమాన పనికి సమాన వేతనం అందడం లేదు. గత ప్రభుత్వం 12 నెలలకు రెన్యూవల్ చేసేది. కానీ ప్రస్తుతం 10 నెలలకే రెన్యూవల్ చేయడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం కరోనా సమయంలో ఒకవైపు వేతనాలు లేక, మరోవైపు ఉద్యోగ భద్రత లేక వీరంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కావున పై తరగతి వారందరినీ తమరు ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన మేరకు సమస్యలు పరిష్కరించాలని, రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి